## జిల్లా వ్యాప్తంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాలు

**పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా**



**మిర్యాలగూడ-సత్యనిష్ఠ:** జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచనల మేరకు జిల్లా వ్యాప్తంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్పీ సీఐ నాగరాజు, 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, 2 టౌన్ ఎస్ఐ సైదా బాబు, ఆర్ఐ సంతోష్ తో పాటు ఐటీ సెల్, బాంబ్ డిస్పోజల్, సైబర్ క్రైమ్, ఫింగర్ ప్రింట్స్, కమ్యూనికేషన్, డీసీఆర్బీ, స్పెషల్ బ్రాంచ్, డాగ్ స్క్వాడ్ విభాగాల అధికారులు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్హెచ్ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.




# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

24 శనివారం అక్టోబర్ 2026 | పేజీలు: 3


## కలెక్టరేట్‌లో ఘనంగా ప్రజా వీరుడు సాయన్న జయంతి

**జిల్లా కలెక్టర్ తేజస్ పవార్**

**సూర్యాపేట/గరిడేపల్లి (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో):** నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య వ్యవస్థ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి నిరుపేదల ఆకలి తీర్చిన ప్రజా వీరుడు పండుగ సాయన్న అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పండుగ సాయన్నను తెలంగాణ రాబిన్ హుడ్ గా పిలుస్తారని తెలిపారు. నిజాం




పాలకుల ధాన్యాగారాలను కొల్లగొట్టి ఆ ధాన్యాన్ని పేదలకు పంచిపెట్టేవారని, ధనవంతులు, భూస్వాముల ఆధిపత్యానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారని పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో జన్మించిన సాయన్న చిన్నతనం నుంచే దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప ప్రజా వీరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డీఆర్ఓ ప్రేమ్ రాజ్, బీసీ వెల్ఫేర్ అధికారి విశాల్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, డీసీఓ శ్రీరామ్, బీసీ సంఘ నాయకులు ఈదుల యాదగిరి ముదిరాజ్ కమ్యూనిటీ జిల్లా అధ్యక్షులు, కళా కరుణాకర్ స్టేట్ సెక్రటరీ, కందుల రమేష్, చలమల నరసింహ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, బూర మల్సూర్ గౌడ్ జై గౌడ అధ్యక్షులు, పి. వీరాచారి విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు, డాక్టర్ కృష్ణ, బంటు టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా ప్రచార కార్యదర్శి, తన్నీరు రాంప్రభు రాష్ట్ర ఉపాధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం, మామిడి వెంకటేశ్వర్లు మాజీ జిల్లా అధ్యక్షులు, దున్న శ్యాం టీఎన్జీవో జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే తొలగించాలి:సీపీఎం పార్టీ డిమాండ్



**సత్య నిష్ఠ ఆర్ సి హుజూర్నగర్:** కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రం అయినా గరిడేపల్లి లో ప్రజా సంఘాలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోబి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఎం మండల కార్యదర్శి ఎస్.కె. యాకూబ్ మాట్లాడుతూ ఢిల్లీలో విద్యార్థులు, యువతపై ఢిల్లీ పోలీసులు దాడి చేసి అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తక్షణమే SIR ప్రక్రియను రద్దు చేయాలని, ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని కోరారు. ఎన్నికల కమిషన్‌లో ముగ్గురు సభ్యులున్నప్పటికీ ఆయన ఒక్కరే నిర్ణయాలు తీసుకోవడం వల్ల దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయని అన్నారు. ఢిల్లీలో నిరసన తెలుపుతున్న యువత, విద్యార్థులు, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమిస్తున్న వారిని రక్షించాలని కోరారు. డబుల్ ఇంజన్ సర్కారు తీసుకుంటున్న నిర్ణయాల వల్ల దేశవ్యాప్తంగా ఇప్పటికే 13 కోట్ల 52 లక్షల ఓట్లు తొలగించబడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. తొలగించిన ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని, లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దోసపాటి బిక్షం, రాయరాల శ్రీనివాస్, నందిపాటి మట్టయ్య, మండవ సైదులు, బి. శ్రీనివాస్, పందిరి వీరారెడ్డి, గుండెబోయిన సైదులు, మార్కపూడి వీరస్వామి, ఎలావల నారాయణ, జిలకర పెంటయ్య, సారెడ్డి సైదిరెడ్డి, బాలయ్య, ఎస్.కె. నాగులు, ఎల్. సంతోష్, కందుకూరి శ్రీనివాస్, బొడ్డుపల్లి బిక్షం, పోలేపల్లి వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పొనుగోడులో ముమ్మరంగా ఓటర్ నమోదు కార్యక్రమం

**సత్య నిష్ఠ ఆర్ సి హుజూర్నగర్ గరిడేపల్లి:** పొనుగోడు బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరంగల్ , ఖమ్మం, నల్గొండ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమం శుక్రవారం రెండో రోజు ముమ్మరంగా కొనసాగింది. పట్టభద్రులందరూ స్వచ్ఛందగా వచ్చి దరఖాస్తులు ఇవ్వడం జరుగుతుంది అని నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పలువురు మాట్లాడుతూ ఎన్నికల ముందు నిరుద్యోగులకు , ఉద్యోగులకి ఇచ్చిన హామీలని తుంగలోకి తొక్కి వారిని మోసం చేసిందన్నారు. అలవు కాని



గారడి మాటలతో గద్దెని ఎక్కి అధికారంలోకి వచ్చాక యువతని పూర్తిగా మర్చిపోయారన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ మోసపూరిత కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, పట్టభద్రులందరూ తగిన బుద్ధి చెప్పాలన్నారు. బిఆర్ఎస్ జైత్రయాత్ర ఎమ్మెల్సీ ఎన్నికలతో ప్రారంభం కానుందన్నారు. ప్రతి గ్రాడ్యుయేట్ తమ ఓటును నమోదు చేసుకొని ఓటు హక్కుని వినియోగించుకోవాలని బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. నిరుద్యోగుల పక్షాన నిరంతరం పోరాడే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధికార ప్రతినిధి రామ్ సైదులు, వార్డు మెంబర్లు అనంతు కరుణాకర్ గౌడ్, రామ్ మధు, నాయకులు పొలంపల్లి మహా ఆంజనేయులు,భాస్కర్, నందిపాటి మధు, నరహరి, రామ్ సతీష్, పంగ నాగయ్య, పట్టభద్రులు కొత్త వీరస్వామి, పాల్గొన్నారు.

## డిండి ఆయకట్టు పంటలను కాపాడేందుకు కల్వకుర్తి నీటిని విడుదల చేయాలి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే బాలు నాయక్ వినతి**



**దేవరకొండ-అక్టోబర్ 23(సత్యనిష్ఠ):** తీవ్ర వర్షాభావ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావంతో ఆయకట్టు పరిధిలోని పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా డిండి రిజర్వాయర్ కు వెంటనే నీటిని విడుదల చేసి పంటలు ఎండిపోకుండా రైతాంగాన్ని ఆదుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తీవ్ర వర్షాభావం కారణంగా డిండి ప్రాజెక్టు పరిధిలో నీటి కొరత తీవ్రంగా ఉందని, దీంతో ఆయకట్టు కింద సాగు చేసిన పంటలకు నీరందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే పంటలపై వర్షాభావ ప్రభావం పడుతున్న నేపథ్యంలో ఆలస్యం జరిగితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు.

## మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్



**దేవరకొండ-అక్టోబర్ 23( సత్యనిష్ఠ):** మహిళా సమాఖ్య భవనం ప్రారంభోత్సవం సందర్భంగా అక్కచెల్లెళ్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. కార్యక్రమంలో పున్న వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహా, కిన్నెర హరికృష్ణ, సిరాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నకేశవపురంలో నిలిచిపోయిన మినీ ఎస్‌బీఐ బ్యాంకు సేవలను పునరుద్ధరించాలి

- సూర్యాపేట జిల్లా బీజేపీ ఓబీసీ కార్యదర్శి మేకల నాగరాజు



కోదాడ - అక్టోబర్ 23 (సత్యనిష్ఠ) కోదాడ నియోజక వర్గ పరిధి లోని నడిగూడెం మండలం చెన్నకేశవపురం గ్రామంలో గతంలో అందుబాటులో ఉన్న మినీ ఎస్‌బీఐ బ్యాంకు సేవలు ప్రస్తుతం నిలిచి పోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సూర్యాపేట జిల్లా బీజేపీ ఓబీసీ కార్యదర్శి మేకల నాగరాజు అన్నారు. గతంలో గ్రామం లోనే బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండటంతో ప్రజలు తమ ఆర్థిక లావాదేవీలు సులభంగా నిర్వహించు కున్నారని తెలిపారు. ప్రస్తుతం మినీ ఎస్‌బీఐ బ్యాంకు సేవలు అందుబాటులో లేకపోవడంతో వృద్ధులు, రైతులు, మహిళలు, పింఛనుదారులు, సామాన్య ప్రజలు బ్యాంకు లావాదేవీల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దీనివల్ల ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు పెరిగి ఇబ్బందులు కలుగు తున్నాయని అన్నారు. సంబంధిత బ్యాంకు అధికారులు ఈ సమస్యపై స్పందించి, చెన్నకేశవపురం గ్రామంలో మినీ ఎస్‌బీఐ బ్యాంకు సేవలను తిరిగి ప్రారంభించాలని మేకల నాగరాజు కోరారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బ్యాంకింగ్ సేవలను త్వరితగతిన పునరుద్ధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

- ములకలపల్లి రాములు



కోదాడ, అక్టోబర్ 23( సత్య నిష్ఠ):ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, ఢిల్లీ ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. రంగా థియేటర్ సెంటర్ లో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోటగిరి వెంకటనారాయణ, ఎం. ముత్యాలు, షేక్ సైదా, జాలకంటి విజయలక్ష్మి, అలసగాని బ్రహ్మయ్య, రాపోలు సూర్యనారాయణ, నాగాటి రాములు, సోంపంగు రాధాకృష్ణ, జంగపల్లి శీను, కలయాసన్, తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమర పోలీసు హెడ్ కానిస్టేబుల్ బడే సాహెబ్ కుటుంబాన్ని పరామర్శించిన అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి

**సూర్యాపేట (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో- గౌస్):** పోలీసు ఫ్లాగ్ డే వారోత్సవాలు--2026, పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి పట్టణంలో నివసిస్తున్న పోలీసు అమరవీరుడు హెడ్ కానిస్టేబుల్ బడే సాహెబ్ కుటుంబ సభ్యులను వారి నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల సమక్షంలో బడే సాహెబ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పిస్తూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని, విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల భద్రతే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని



పేర్కొన్నారు. 2000 సం.లో తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌పై నక్సలైట్లు దాడి చేసిన సమయంలో విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ బడే సాహెబ్ వారితో వీరోచితంగా పోరాడి అమరులయ్యారని గుర్తుచేశారు. విధి నిర్వహణలో ధైర్యసాహసాలు ప్రదర్శించి, ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన ఆయన పోలీసు శాఖకు గర్వకారణమని అన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని, వారి త్యాగఫలితంగానే ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించగలుగుతున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల పోలీసు శాఖ ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, అమరవీరుల కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పోలీసు ఫ్లాగ్ డే వారోత్సవాల సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతోపాటు, వారి సేవలను ప్రజలకు తెలియజేయడం, వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను తెలుసుకోవడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. దేశం కోసం, ప్రజల భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులను ప్రతి పౌరుడు గౌరవించాలని, వారి త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్, కార్యదర్శి కిరణ్, అమర పోలీసు బడే సాహెబ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు సహాయ కేంద్రం ప్రారంభం

- తెలంగాణ పర్యటక చైర్మన్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నివేదిత, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా

**సూర్యాపేట (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్):** సూర్యాపేట పట్టణంలోని 15వ వార్డులో 15వ వార్డు కౌన్సిలర్ పిల్లల భవాని రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మం--వరంగల్--నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు సహాయ కేంద్రాన్ని ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత,ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కును నమోదు



చేసుకోవడం బాధ్యతగా భావించాలని సూచించారు. ఓటర్ల నమోదు ప్రక్రియపై పట్టభద్రులకు అవగాహన కల్పించడంతో పాటు, నమోదు సమయంలో అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఇలాంటి సహాయ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం--వరంగల్--నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పట్టభద్రులంతా ఐక్యంగా ముందుకు వచ్చి ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, 48వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, వార్డు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటికో మనిషి, ఊరికో బండి - నల్లగొండకు రండి

**రైతు సంఘం మహాసభలను జయప్రదం చేద్దాం: బెల్లంకొండ సత్యనారాయణ**



**కోదాడ-అక్టోబర్ 23( సత్య నిష్ఠ):** నడిగూడెం మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ సమావేశం రేఖా తిరపయ్య అధ్యక్షతన జరిగింది. ఇంటికో మనిషి, ఊరికో బండి చలో నల్లగొండకు రండి, రైతు సంఘం మహాసభలను జయప్రదం చేద్దామని జిల్లా రైతు సంఘం నేత బెల్లంకొండ సత్యనారాయణ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర రైతు సంఘం మాజీ నేత ఏనుగుల వీరాంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ కోరట్ల శ్రీనివాస్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎస్కే లతీఫ్ బాబు, ఎస్కే మస్తాన్, మాజీ కార్యదర్శి కాసాని కిషోర్, డీవైఎఫ్ఐ మండల ప్రెసిడెంట్ కేసగాని భద్రయ్య, సీనియర్ నాయకులు బొడ్డు వెంకటనారాయణ, మండల కమిటీ సభ్యులు సంపతి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.